# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


శిబిరంలో పాల్గొన్న వైద్యులు

మోతీనగర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అవంతి నగర్ తోట సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మూసాపేట డివిజన్ అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్‌లో ఏజీఐ గ్రీన్ ప్యాక్, ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ, అవంతి నగర్ తోట సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు బసవయ్య, మౌనిక రెడ్డి పర్యవేక్షణలో శిబిరం కొనసాగింది. మధుమేహం, బీపీ, చర్మ, దంత, కీళ్ల, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. సీఎస్ఆర్‌లో భాగంగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. సుమారు 200 మందికి వైద్య సేవలను అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ స్వామి, ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ సిబ్బంది నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నీటి కాలువ నిర్మాణం చేపట్టాలి


జోనల్ కమిషనర్‌కు సమస్యలను వివరిస్తున్న కార్పొరేటర్ శిరీష

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శివ శక్తి నగర్‌లోని స్ట్రాం వాటర్ డ్రైన్ కుంగిపోయి ఉందని, కాలనీలోకి వచ్చే వరద నీటిని నివారించేందుకు తక్షణమే నీటి కాలువ నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ పగుడాల శిరీష అన్నారు. ఈ మేరకు శుక్రవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఆఫీసు ఈస్ట్ గేట్ నుంచి శ్రీహరినగర్ వసుంధర హాస్పిటల్ వరకు దెబ్బతిన్న సీసీ రోడ్డుకు నిధులు కేటాయించాలన్నారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సీహెచ్. ప్రభాకర్ గౌడ్, భాస్కర్ రావు, సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నేతకు ఘన నివాళి



కూకట్‌పల్లి: కార్మిక నేత తాటికాయల నర్సయ్య 4వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం వివిధ హోదాలో కార్మిక నాయకుడిగా అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో యేసురత్నం, వెంకన్న, రాజు, అఖిల్, శంకర్, సంపత్, విఠల్, మల్లేష్, నాగబాబు, మహేష్, వినోద్, సుగుణమ్మ, గంగమ్మ, మారమ్మ, కొమరమ్మ పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

మోతీనగర్: మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ అన్నెం కోటిరెడ్డి, క్యాంప్ చైర్మన్ నలమాల్పు అంజిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సనత్‌నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ టీం మోతీనగర్ కో ఆపరేటివ్ ఎంఎన్‌జె కేన్సర్ హాస్పిటల్ డాక్టర్ ఎస్.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం ఉంటుందన్నారు. శిబిరంలో స్పెషలిస్ట్ జనరల్ చికిత్సలు, కేన్సర్, ఎముకలు, కళ్లు, దంతాలు, వినికిడి సమస్యలతో పాటు బీపీ, షుగర్, ఈసీజీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ శిబిరం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

# సభ్యత్వ నమోదుకు విశేష స్పందన


కార్యక్రమంలో వినోద్ కుమార్ గౌడ్ తదితరులు

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్‌లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో 22,500 మంది సభ్యత్వాలు స్వీకరించారని బీజేపీ డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్ గౌడ్ తెలిపారు. కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు సూచన మేరకు డివిజన్ పరిధిలోని కైత్లాపూర్‌లో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి బీజేపీ అందిస్తున్న సుపరిపాలన, అందుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సభ్యత్వ నమోదుకు ప్రజల మద్దతు లభిస్తుందన్నారు. యువతను అత్యధికంగా సభ్యత్వంలో భాగస్వామ్యం చేశామని తెలిపారు. సత్యనారాయణ, సాయి, జగదీష్, వెంకట్, ధనుంజయ్, మోహన్, వెంకటేష్, గోపి, సన్నీ, సూరిబాబు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

# సర్వే పేరుతో బీసీలను మోసగిస్తే ఊరుకోం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


ఎమ్మెల్యే కృష్ణారావు నివాసానికి స్టిక్కర్ అంటిస్తున్న అధికారులు, సిబ్బంది


సర్వే వివరాలు తెలుసుకుంటున్న జోనల్ కమిషనర్

కూకట్‌పల్లి: కుల గణన సర్వే పేరుతో బీసీలకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టారు. అందులో భాగంగా ఎమ్మెల్యే ఇంటికి సిబ్బంది స్టిక్కర్ అంటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీ కులగణన సర్వేను స్వాగతిస్తున్నామన్నారు. కానీ ఎమ్మెల్యేలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అసెంబ్లీలో చర్చించకుండా సొంత నిర్ణయాలతో


మూసాపేట డివిజన్‌లో ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న ఎన్యుమరేటర్

సర్వే చేపట్టడం సరైన పద్ధతి కాదన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు బీసీ కుల గణనతో పాటు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, కృష్ణయ్య, డివిజన్ అధ్యక్షులు సంతోష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మూసాపేట డివిజన్‌లో..

మూసాపేట: మూసాపేట డివిజన్ పరిధిలో శుక్రవారం మూడవ రోజు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. సుమారు 4 వేల ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. డివిజన్ పరిధిలో 18 వేల ఇళ్లు ఉండగా మూడు రోజులుగా 12,627 ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు.

### జోనల్ కమిషనర్ తనిఖీ

మోతీనగర్: ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు వివరాలు అందజేయాలని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. మూసాపేట డివిజన్ స్నేహపురి కాలనీలో స్టిక్కర్ల అంటివేత ప్రక్రియను జోనల్ కమిషనర్ తనిఖీ చేశారు. అల్లాపూర్ డివిజన్‌లో 282 మంది ఇళ్లకు స్టిక్కర్లు అంటించారని ఏఈ రంజిత్ తెలిపారు.

## రామాలయంలో 150 కేజీల ఇత్తడి గంట



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రామాలయంలో శుక్రవారం 150 కేజీల ఇత్తడి గంటను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు నాయినేని సూర్యారావు, లక్ష్మీబాయి దంపతులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వందల ఏళ్ల చరిత్ర గల రామాలయ పునర్నిర్మాణం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజాదేవి రంగారావు, చైర్మన్ తులసిరావు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న గొట్టిముక్కల పద్మారావు

## ఘనంగా జన్మదిన వేడుకలు

ఆల్విన్‌కాలనీ: కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వివేకానంద నగర్‌లోని ఆయన నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలు, మిత్రులు పద్మారావుతో కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అంబటి రాంబాబు, అఖిల్, జగన్, షహనూర్, శివ, కుమార్, శంకర్ పాల్గొన్నారు.


దుస్తులు, పండ్లు అందజేస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సాదు ప్రతాప్ రెడ్డి


దయార్‌గూడలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మేకల రమేష్ తదితరులు


ఆర్‌పీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

## సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి (జోన్‌బృందం): జనహృదయ నేత, సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆల్విన్‌కాలనీ: విద్యుత్ మరమ్మతుల కారణంగా పీజేఆర్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30, మధ్యాహ్నం 2:30 నుంచి 4:30 గంటల వరకు పీజేఆర్ నగర్, జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ, సుభాష్ చంద్రబోస్ నగర్, మహావీర్ నగర్‌లలో అదే విధంగా 11కేవీ శ్రీసాయినగర్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు సంగీత్‌నగర్, దయార్‌గూడ, సాయిబాబా కాలనీ, శ్రీసాయి నగర్, విజ్ఞానపురి కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని


శారద

మూసాపేట: కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని శారద రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు అర్హత సాధించింది. గుర్రంగూడ జీఎన్ఆర్ గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకటయ్య తెలిపారు. ఆమెను ప్రిన్సిపాల్ అభినందించారు.

## ధోబీఘాట్ ప్రహరీ పనుల పరిశీలన

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు 3వ ఫేజ్‌లోని ధోబిఘాట్ వద్ద నిర్మాణంలో ఉన్న ప్రహరీ నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లోని ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ సాయిప్రసాద్ పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు



మూసాపేట: మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా నియమితులైన వంశీకృష్ణని శుక్రవారం డివిజన్ కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సతీష్‌గౌడ్, సబిహా బేగం, మాజీ కార్పొరేటర్‌లు తూము శ్రావణ్‌కుమార్, బాబురావు, మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, బాలానగర్ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.